క్లుప్తంగా

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సామేల్



సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదివారం హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన అడ్డగూడూరు, మద్దిరాల, నాగారం మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలన్నీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని తెలిపారు.

గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఎన్నిక

సూర్యాపేట : పట్టణంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముప్పారపు నరేందర్‌కుమార్, ఉపాధ్యక్షులుగా మారం పవిత్ర, చల్లా లక్ష్మీకాంత్, బొలిశెట్టి మధు, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ తోట కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా దేవరశెట్టి నాగరాజు, కోశాధికారిగా ఉప్పల శ్రవణ్ కుమార్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా గండూరి కృపాకర్ ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా మీలా మహదేవ్, సోమ హేమమాలిని, ముప్పారపు నాగేశ్వరరావు, గెల్లి అంజన్ ప్రసాద్, గుండా కిరణ్ కుమార్, మాడిశెట్టి శ్రీనివాస్, నల్లపాటి శ్రీధర్, జెల్లా ప్రసాద్, మిర్యాల వెంకటేశ్వర్లు, పీవీ లక్ష్మీనారాయణలను ఎన్నుకున్నారు.

భవనాల నిర్మాణానికి కృషి హర్షణీయం



మాట్లాడుతున్న నాయకులు

మద్దిరాల : ప్రభుత్వ కార్యాలయాలకు భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే మందుల సామేల్ కృషి చేయడం హర్షణీయమని ప్రత్యేక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఎనిమిదేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అధికారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అయితే ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ సీఎం రేవంత్‌రెడ్డిని కోరడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పచ్చిపాల వెంకన్న, కొమ్ము అంజయ్య, భూతం చలం, వల్లపు రమేష్, పాలబిందెల శ్రీనివాస్, చెన్ను, పొన్నం వెంకన్న, బీమన బోయిన లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

హుజూర్‌నగర్ : పట్టణంలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ యాకుబ్‌పాషా ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 7, 20, 27వ వార్డులలో డెంగీ పాజిటివ్ కేసులు నమోదవుతున్నందున ఆయా వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. స్ప్రేయింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా వార్డుల అధికారులు, మెప్మా ఆర్పీలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి భజన పోటీలు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం, శ్రీ అన్నమయ్య భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సాయిబాబా కల్యాణ మండపంలో జిల్లా స్థాయి భజన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 11టీములు పాల్గొన్నాయి. ఈ పోటీలలో సీతారామాంజనేయ భజన మండలి అల్లిపురం వారు ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. ద్వితీయ బహుమతిని జైగురు భజన మండలి గానుగబండ, తృతీయ బహుమతిని రేవూరి నీలంపాటి లక్ష్మీఅమ్మ భజన మండలి, చతుర్థ బహుమతిని శ్రీశ్రీనివాస భజన మండలి శ్రీనివాసపురం, పంచమ బహుమతిని వెంకటేశ్వర భజన మండలి గుడిమల్కాపురం వారు గెలుచుకున్నారు. న్యాయ నిర్ణేతలుగా ఎం.బ్రహ్మం గురూజీ, బి.చంద్రం వ్యవహరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు బాచిమంచి కొండయ్య, చప్పిడి భిక్షం, ఆకుల రాము, దొంతగాని సత్యనారాయణ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఏఈల కొరత

- నాగారం సబ్ డివిజన్‌లో ఐదు ఏఈ పోస్టులకు అన్నీ ఖాళీ
- డివిజన్ మొత్తానికి డీఈ ఒక్కరే దిక్కు
- నిర్వహణ చూసే వారు లేక అధ్వానంగా మారుతున్న రోడ్లు



నాగారం పీఆర్ సబ్ డివిజన్ కార్యాలయం

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలోని నాగారం సబ్ డివిజన్‌కు పంచాయతీ రాజ్ శాఖలో ఏఈల కొరత వేధిస్తోంది. ఈ సబ్ డివిజన్‌లో ఒక్కరంటే ఒక్కరు కూడా ఇంజనీర్లు లేరు. సబ్ డివిజన్ మొత్తం చూసే డీఈ ఒక్కరు మాత్రమే ఉన్నారు. నాగారం సబ్ డివిజన్‌లో తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం మూడు మండలాలు ఉన్నాయి. ఈ మూడు మండలాలకు పంచాయతీరాజ్ ఏఈలు లేరు. అలాగే నాగారం సబ్ డివిజన్ కార్యాలయంలో ఇద్దరు ఏఈలు ఉండాల్సి ఉండగా ఈ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. మొత్తం సబ్ డివిజన్ పరిధిలో ఐదు ఏఈ పోస్టులు ఖాళీ ఏర్పడ్డాయి. దీంతో నాగారం డీఈ ఒక్కరే సబ్ డివిజన్ మొత్తం చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పించే పనులు జరుగుతున్నాయి. వీటిని కూడా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాల్సి ఉంటుంది.

అధ్వానంగా రోడ్లు..

నాగారం సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వర్షాలకు ఈరోడ్లు మరింత దెబ్బతింటున్నాయి. వీటి నిర్వహణను ఇంజనీరింగ్ అధికారులు చూడాల్సి ఉంటుంది. అలాగే జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం నుంచి తుంగతుర్తి మండలం మీదుగా నూతనకల్ మండలం వరకు రోడ్డు విస్తరణకు రూ.32 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ జరుగుతోంది. అలాగే అర్వపల్లి- కొత్తగూడెం రోడ్డు బీటీ రెన్యూవల్‌కు నిధులు మంజూరు కాగా టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ పనులను వెంటనే మొదలు పెట్టించాల్సిన ఏఈలు లేక పనులు ప్రారంభం కావడం లేదు. అలాగే వివిధ గ్రామాల రోడ్ల బీటీకి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపారు. వీటితో పాటు కొన్ని రోడ్ల బీటీ రెన్యూవల్‌కు కూడా ప్రతిపాదనలు వెళ్లాయి. వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు లేరు. వెంటనే ఏఈ పోస్టులను భర్తీ చేయాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

రోడ్ల నిర్వహణ చూసే అధికారులే లేరు



నాగారం సబ్ డివిజన్‌లో ఏ ఒక్క మండలానికి కూడా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు లేరు. దీంతో రోడ్ల నిర్వహణ సరిగా లేక ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అన్ని మండలాల్లో ఏఈ పోస్టులను భర్తీ చేసి కొత్తగా బీటీ రోడ్లను నిర్మించాలి. బీటీ రెన్యూవల్ చేయాల్సిన గ్రామాల్లో పనులను వెంటనే చేపట్టాలి.

– వజ్జె శ్రీనివాస్, సీపీఎం నాయకుడు

ఖాళీ పోస్టులు భర్తీ కావాల్సి ఉంది



ఇటీవల జరిగిన బదిలీలలో ఏఈలు బదిలీ అయ్యారు. కొత్త ఏఈల పోస్టులు భర్తీ కావాల్సి ఉంది. కొత్త ఏఈల నియామకంలో ఇక్కడ పోస్టులు భర్తీ చేస్తారు. తిమ్మాపురం-సంగెం రహదారి విస్తరణకు టెండర్ ప్రక్రియ జరుగుతోంది. అర్వపల్లి- కొత్తగూడెం రోడ్డు బీటీ రెన్యూవల్‌కు టెండర్ పూర్తయింది. వర్షాలు తగ్గగానే పనులు ప్రారంభిస్తాం. పలు గ్రామాల బీటీ రోడ్ల రెన్యూవల్, కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాము.

– ఎల్. బాబూరావు, నాగారం సబ్ డివిజన్ పీఆర్ డీఈ

ఆలయ పునఃప్రతిష్ఠ వార్షికోత్సవాలు



దండుమైసమ్మ ఆలయంలో అమ్మవారి దర్శనానికి వస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



దండుమైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న దామోదర్‌రెడ్డి, తదితరులు

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండల పరిధిలోని నెమ్మికల్ దండుమైసమ్మ ఆలయ నూతన విగ్రహ పునఃప్రతిష్ఠ వార్షికోత్సవాలను మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉత్సవాల ముగింపు సందర్భంగా గ్రామాల్లోని మహిళలంతా బోనాలు సమర్పించారు. అలాగే గ్రామంలోని ఆలయాలన్నింటిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయంలో గణపతి హోమంతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డిలు ఆలయంలో పూజలు చేశారు. దండుమైసమ్మ ఉత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆత్మకూరు ఎస్ఐ సైదులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆలయానికి దర్వాజా అందజేత



దర్వాజా అందజేస్తున్న దాతలు రవిశేఖర్, దీపారాణి

సూర్యాపేటరూరల్: శ్రీ భేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ దీవెనలు పట్టణ ప్రజలందరిపై ఉండాలని ప్రముఖ సైంటిస్ట్ డాక్టర్ రవిశేఖర్, దీపారాణి అనంతుల అన్నారు. జిల్లా కేంద్రంలోని తిరుమల నగర్ భేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి రూ. లక్ష 50వేల విలువ చేసే టేకు దర్వాజా, తలుపులను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్దాసు ఏడుకొండలు, ఆర్గనైజర్ వల్దాస్ రాజీవ్, హనుమంతరావు, జలంధర్‌రెడ్డి, బాలగౌడ్, రవీందర్, శ్రీనివాస్, జయమ్మ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

- జీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

చివ్వెంల : పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ, సూర్యాపేట మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ మొదటివారం నుంచి అక్టోబర్ 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సూర్యాపేట నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వాలు అధిక సంఖ్యలో నమోదుచేయాలని సూచించారు. 100 సభ్యత్వాలు చేసిన వారికి క్రియాశీలక సభ్యత్వం వస్తుందని తెలిపారు. వారికి మండల, జిల్లా స్థాయిలో పదవులు వస్తాయన్నారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్‌లుగా రంగినేని లక్ష్మణ్‌రావు, గోగుల రమేష్, సలిగంటి శ్రీనివాస్, నూకల శైలేందర్‌లను నియమించారు. అదే విధంగా సూర్యాపేట మండల ఇన్‌చార్జ్‌లుగా ఉప్పు శ్రీనివాస్, జ్యోతుల యుగేందర్, పలస వెంకన్న, రవిలను నియమించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబీబ్, జిల్లా నాయకులు చంద్రారెడ్డి, వెన్న శశిదర్ రెడ్డి, అయితగాని జానయ్య, అరూరి శివ తదితరులు పాల్గొన్నారు.

బీపీ మండల్ ఆశయసాధనకు కృషిచేయాలి



నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

మోత్కూరు : ప్రతిఒక్కరూ బీపీ మండల్ ఆశయసాధనకు కృషిచేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం బీపీ మండల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హైస్కూల్ చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్, బాలెంల మధు, వల్లాల నర్సింహ, అల్లె యాదయ్య, నాగప్ప, అల్లె రాజు, పంగ సుంకయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వేడుకలకు ముస్తాబవుతున్న గణనాథులు





అర్వపల్లిలో వినాయకుడి విగ్రహాలకు రంగులు వేస్తున్న చిత్రకారులు

అర్వపల్లి : వినాయక చవితి వేడుకలకు విగ్రహాలు సిద్ధమవుతున్నాయి. అర్వపల్లిలో రాజస్థాన్ రాష్ట్రం నుంచి వచ్చిన వ్యాపారులు విగ్రహాలను తయారు చేస్తున్నారు. పీఓు, సున్నం, రంగులు ఇతర సామగ్రిని ఆ రాష్ట్రం నుంచే తెచ్చి ఇక్కడ కార్మికులతో విగ్రహాలను తయారు చేయిస్తున్నారు. సుమారు 20మంది కార్మికులు విగ్రహాల తయారీలో నిమగ్నమయ్యారు.ఒక్కో విగ్రహం 3ఫీట్ల నుంచి 10 ఫీట్ల ఎత్తు వరకు ఉన్నాయి. అలాగే ప్రత్యేకంగా చిత్రకారులను తీసుకొచ్చి రంగులు దిద్దిస్తున్నారు.

300లకు పైగానే విగ్రహాలు..

అర్వపల్లిలో రాజస్థాన్ వ్యాపారులు ప్రతిఏటా 300కు పైగానే విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటికే కొన్ని విగ్రహాలు అమ్మకానికి సిద్ధం కాగా మరికొన్నింటి పనులు జరుగుతున్నాయి. ఒక్కో విగ్రహానికి సుమారు రూ. 4వేల నుంచి రూ. 15వేల వరకు ధరలు ఉన్నాయి. 10రకాల మోడల్స్‌లో విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇందులో రామమందిరం, నంది, హనుమాన్, చెట్లు, జింక, పాములు, ఏనుగు ఇలా రకరకాల ఆకారాల్లో విగ్రహాలు తయారు చేస్తున్నారు. ప్రస్తుతం అన్ని విగ్రహాలకు తుది మెరుగులు దిద్దుతున్నారు. అయితే అర్వపల్లి రెండు జాతీయ రహదారులకు ప్రధాన కూడలి కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మండపాల నిర్వాహకులు ఇక్కడికి వచ్చి విగ్రహాలను కొనుగోలు చేసి తీసుకెళ్తారు.

రాజస్థాన్ నుంచి వచ్చాం



మాది రాజస్థాన్ రాష్ట్రం. అయితే ప్రతిఏటా 6నెలల ముందే ఇక్కడికి వచ్చి విగ్రహాలను తయారు చేసి అమ్ముతాం. ఈసారి కూడా 6నెలల నుంచే విగ్రహాల తయారీ మొదలు పెట్టాం. 10రకాల మోడల్స్‌లో విగ్రహాలు తయారు చేశాం. ఉత్సవాల నిర్వాహకులకు తక్కువ ధరలకు విగ్రహాలు అమ్మడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

– కాలోరాం, వ్యాపారి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రగతి విద్యాలయంలో 2000–2001 విద్యా సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆనాటి గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కొప్పుల భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ కొప్పుల రంగారెడ్డి, ఉపాధ్యాయులు వీరారెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సైదిరెడ్డి, రమేష్, యూసుఫ్‌బాబా, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంద్రవెల్లి ముత్యాలమ్మ పండుగ



మాజీ కౌన్సిలర్ బైరు దుర్గయ్య ఇంట్లో మొదటి బోనం ఎత్తుతున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, తదితరులు



వేడుకల్లో పాల్గొని యువతికి బోనం ఎత్తుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, పాల్గొన్న నాయకులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం శివసత్తుల ఆటలతో భేరీల మోతలతో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల వేణారెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు.



దేవాలయంలో కొబ్బరికాయలు కొట్టి పూజలు చేస్తున్న మహిళలు



బోనాలతో శివసత్తుల ప్రదర్శన



దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలి

మద్దిరాల : అధికారులు రికార్డులను పరిశీలించి తనకు న్యాయం చేయాలని రైతు రావుల నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం కుంటపల్లి గ్రామంలోని 34వ సర్వే నంబర్ వ్యవసాయ భూమిలో విలేకరులతో మాట్లాడారు. కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డికి చెందిన 0.25 గుంటల భూమి సూర్యాపేట -దంతాలపల్లి రోడ్డుకు పోయిందని తెలిపారు. అయితే 0.25 గుంటల భూమిని తన భూమి నుంచి తీసుకోవాలని ప్రయత్నిస్తున్నాడని, తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు తన వ్యవసాయ భూమిని, కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి భూమిని సర్వేచేసి రికార్డుల పరంగా న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై తహసీల్దార్ అమీన్‌సింగ్‌ను వివరణ కోరగా రికార్డులను పరిశీలించి, ఫీల్డ్ సర్వే చేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోడి శ్రీశైలం, గుండ్ల ఉపేందర్, పొన్నం శ్రీను, తిరుపతి రెడ్డి, సాయిరెడ్డి, బొడ్డు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



మొక్కలు నాటుతున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని, ప్రకృతి సమతుల్యతకు వన సంరక్షణ చేపట్టాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని నూతన రామాలయం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, రామాలయ కమిటీ సభ్యులు కృపాకర్, నర్సింహాస్వామి, లయన్స్‌క్లబ్ సభ్యులు సైదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, క్రాంతికుమార్, విశ్వనాథ్, కనకయ్య, శ్రీను, రంగారెడ్డి, ధనుంజయనాయుడు, ఆదినారాయణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో దోమల నివారణకై గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి ఫాగింగ్ నిర్వహిస్తున్నారు. ట్రాక్టర్‌లో ఫాగింగ్ యంత్రంను ఏర్పాటు చేసి వీధులు తిరుగుతు దోమల మందు పిచికారీ చేస్తున్నారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్ కోరారు. కార్యక్రమంలో సిబ్బంది బోయపల్లి వీరయ్య, సతీష్, రామ్మూర్తి, జలేందర్, శ్రీరాములు పాల్గొన్నారు.

వైకుంఠధామాల్లో వసతులు కరువు



కర్విరాలలో నిరుపయోగంగా ఉన్న వైకుంఠధామం

తుంగతుర్తి : గత ప్రభుత్వం గ్రామాల్లో నిర్మించిన వైకుంఠధామాలు వసతులు లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. నిర్మాణాలు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా ఆయా గ్రామాల్లో ప్రజలు వాటిని వినియోగించుకునేందుకు ముందుకు రావడం లేదు. లక్షల రూపాయలతో నిర్మించిన వైకుంఠధామాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి.

తుంగతుర్తి మండలంలో..

తుంగతుర్తి మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కో వైకుంఠధామాన్ని రూ.12.50లక్షలతో నిర్మించారు. అయితే వైకుంఠధామాల్లో బర్నింగ్ షెడ్, టాయిలెట్స్, విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాల్సి ఉంది. కానీ ఎలాంటి వసతులు కల్పించలేదు. కొన్ని వైకుంఠధామాలకు విద్యుత్ లైన్లు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో వైకుంఠధామాలు వినియోగంలోకి రాకుండాపోయాయి.

నీటి సౌకర్యం లేకపోవడంతో..

గానుగుబండ, తుంగతుర్తి, వెంపటి గ్రామాల్లోని వైకుంఠధామాల్లో మాత్రమే నీటి సౌకర్యం కల్పించారు. మిగతా 21 గ్రామల్లో నీటి వసతి కల్పించలేదు. మానాపురంలోని వైకుంఠధామంలో పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కేవలం మూడు, నాలుగు గ్రామాల్లో మాత్రమే వైకుంఠధామాలు వినియోగంలోకి వచ్చాయి. మిగతా గ్రామాల్లో ప్రజలు సొంత భూముల్లోనే అంత్యక్రియలను నిర్వహిస్తున్నారు. వైకుంఠధామాలు గ్రామాలకు దూరంగా ఉండడం వల్ల కూడా ప్రజలు వాటిని వినియోగించడంలేదని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు వైకుంఠధామాల్లో వసతులు కల్పించి వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి



వైకుంఠధామాల్లో నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలి. వసతులు లేకపోవడం, ప్రజలకు అవగాహన లేకపోవడంతోనే శ్మశానవాటికలు నిరుపయోగంగా మారుతున్నాయి.

– బుర్ర శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి, తుంగతుర్తి

బీసీ విద్యార్థి గర్జన కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కృష్ణయ్య, తదితరులు

మునగాల : ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్య, నిరుద్యోగ, వసతిగృహాల సమస్యలు పరిష్కరించాలని, బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని తదితర డిమాండ్లతో సెప్టెంబర్ 5న కోదాడ పబ్లిక్‌క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించే బీసీ విద్యార్థి గర్జన సభను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన నల్లగొండలో జరిగిన ఓ కార్యక్రమంలో బీసీ విద్యార్థి గర్జన సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సభకు బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లెపల్లి అంజి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్, బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు బస్సు రాజ్యం, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు అయితగాని జనార్దన్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం

మోత్కూరు : విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, కార్యదర్శి లావూడియా రాజు అన్నారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సమర భేరి సైకిల్ యాత్ర ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఎఫ్ఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షుడు బుర్రు అనిల్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, నరేందర్, సాయి, వినయ్, రాఖేష్, ఆకాష్, మహేందర్ పాల్గొన్నారు.